నమస్తే తెలంగాణ
# హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I హైదరాబాద్, మంగళవారం 10 జూన్ 2025 | HYDERABAD


## కోకాపేట ఆశలు ఫలించేనా?

నియోపోలిస్ ప్లాట్ల వేలానికి హెచ్ఎండీఏ కసరత్తు

ఎకరం వంద కోట్లు లక్ష్యంగా ధరల నిర్ధారణ

హెచ్ఎండీఏ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

24 ఎకరాల్లో.. 6 ప్లాట్లు




**సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ) :**

రెండేళ్ల కిందట బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన భూముల వేలం.. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎకరం వంద కోట్ల రూపాయలకు విక్రయించి దేశీయ రియల్ ఎస్టేట్ పెట్టుబడులను ఆకర్షించగా... ఇప్పుడు అదే ఆశతో కాంగ్రెస్ సర్కారు భూముల వేలానికి సిద్ధం అవుతున్నది. మార్కెట్ తిరోగమనంలో సాగుతున్నా... భూములకు స్థానికంగా రేటు పెరగకపోయినా.. పెట్టుబడులకు ఆటంకాలు ఎదురైతున్నా ఇలాంటి క్లిష్టమైన సమయంలో భూములను విక్రయించేందుకు

మిగతా IIవ పేజీలో

## తేలికపాటి వానలు



సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కారణంగా గ్రేటర్ పరిధిలో రాగల 48 గంటలలో మోస్తారు నుంచి తేలికపాటి వానలకు అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. నగరంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠం 30.2, కనిష్ఠం 24.9 డిగ్రీలు, గాలిలో తేమ 68శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ద్రోణి ప్రభావంతో గ్రేటర్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.



## చీఫ్ జస్టిస్‌ను సృష్టించి..
# ₹1.34 కోట్లు కొట్టేసి

ఓ రిటైర్డు చీఫ్ సైంటిస్ట్ డిజిటల్ అరెస్ట్

సుప్రీంకోర్టు అసెస్‌మెంట్ చేస్తోందంటూ దోచేసిన సైబర్ నేరగాళ్లు

వర్క్‌వీసా ఇప్పిస్తా అంటూ..

>IIలో


**సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ):**

'మీతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వీడియో కాల్‌లో మాట్లాడుతారు.. ఆయన వీడియో కాల్‌లోకి రాగానే లేచి నిల్చొని నమస్కారం చేయాలి.. ఆ తరువాత మీ కేసు విచారణ మొదలవుతుందం'టూ సైబర్‌నేరగాళ్లు ఫేక్ కోర్టును.. నకిలీ జడ్జీని తయారు చేసి.. కోర్టు ఆధ్వర్యంలో మీ ఖాతాలు అసెస్‌మెంట్ చేస్తామంటూ నమ్మిస్తూ వృద్ధుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఓ రిటైర్డు చీఫ్ సైంటిస్ట్‌ను అలాగే బురిడీ కొట్టించి.. డిజిటల్ అరెస్ట్ చేసి రూ.1.34 కోట్లు సైబర్‌నేరగాళ్లు కొట్టేశారు.. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం..ఉప్పల్‌కు చెందిన రిటైర్డు చీఫ్ సైంటిస్ట్ ఉద్యోగికి గత నెల 31న ఒక గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి మీపై బెంగళూర్‌లోని అశోకనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యిందంటూ చెబుతూ అందుకు సంబంధించిన వివరాలు పోలీస్ అఫీసర్ సందీప్‌రావు వివరిస్తారంటూ ఫోనను మరొకరికి కనెక్ట్ చేశాడు. దీంతో తనకు తానుగా పోలీస్ అఫీసర్‌నంటూ చెప్పుకుంటూ సందీప్‌రావు ఫోన్లో మాట్లాడాడు..'మీ ఆధార్ నంబర్‌ను సదాకత్ ఖాన్

మిగతా IVవ పేజీలో

## కారులో వెంబడించి తుపాకీతో బెదిరించి

### న్యాయవాది ఫిర్యాదుతో కేసు నమోదు



బంజారాహిల్స్, జూన్ 9: తనను కొంతమంది యువకులు కారులో వెంబడించడంతో పాటు తుపాకీతో న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాతబస్తీలోని చందూలాల్ బేలాలో నివాసం ఉంటున్న శైలేష్ సక్సేనా అనే న్యాయవాది ఆదివారం రాత్రి పది గంటల ప్రాంతంలో కుటుంబసభ్యులతో కలిసి కారులో బంజారాహిల్స్ రోడ్ నంబర్ . 12 మీదుగా ఫిలింనగర్ వైపునకు వెళ్తున్నారు. తమతో పాటు ఉన్న గన్‌మెన్‌ను వెంగళరావు బస్‌స్టాప్ సమీపంలో దింపేశారు. కొంతదూరం వెళ్లేలోగా నలుపు రంగు జాగ్వార్ కారులో వచ్చిన నలుగురు యువకులు అతడి కారును వెంబడించడం ప్రారంభించారు. గట్టిగా హారన్లు కొడుతూ కారును ఓవర్‌టేక్ చేసేందుకు యత్నించారు. జానారెడ్డి నివాసం సమీపంలోకి రాగానే కారును ఓవర్‌టేక్ చేస్తూ 'నీ సంగతి చూస్తాం.. ఈరోజు నీ పని అయిపోయింది'.. అంటూ హెచ్చరించారు. దీంతో ఆందోళనకు గురైన శైలేష్ సక్సేనా వేగంగా కారును ముందుకు తీసుకువెళ్లారు. ఫిలింనగర్‌లోని ఫిలిం చాంబర్ వద్ద కారును ఢీకొట్టిన ఆగంతకులు కారును పక్కకు తీసుకువచ్చి ఎయిర్ రైఫిల్‌తో శైలేష్ సక్సేనాను బెదిరించారు. ఈ మేరకు బాధితుడు శైలేష్ సక్సేనా అర్ధరాత్రి తర్వాత బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను ల్యాండ్ కేసుల్లో వాదిస్తుంటానని, దీంతో తనకు అనేక మంది శత్రువులున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా శైలేష్ సక్సేనాపై గతంలో బోజగుట్ట భూముల కబ్జాతో పాటు పలు రకాలైన సివిల్ క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిసింది. అనంతపురానికి చెందిన టీడీపీ నేత దీపక్‌రెడ్డితో కలిసి బోజగుట్టలో 78ఎకరాల స్థలాన్ని ఫోర్జరీ పత్రాలను సృష్టించిన ఘటనలో న్యాయవాది శైలేష్ సక్సేనా అరెస్టయ్యాడు. ఈ నేపథ్యంలో తాజాగా శైలేష్ సక్సేనా ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.



తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు


## కాళేశ్వరం.. జలహారం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 9: కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికి జలహారమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు విచారణ కమిషన్ ముందు హాజరు కావాలని సమన్లు జారీ చేయడంతో సంఘీభావంగా అన్ని నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ భవన్‌కు ర్యాలీగా వెళ్లారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి కార్యాలయం నుంచి తెలంగాణ భవన్‌కు ర్యాలీ తీశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు ఉద్యోగాలంటూ పోరాటం చేసిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావును విచారణకు పిలవడం సిగ్గుచేటని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.

## మాన్‌సూన్ పనులు హైడ్రాకు

### ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక సెక్రటరీ ఇలంబర్తి




సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ నుంచి మరిన్ని అధికారాలు హైడ్రా ఆధీనంలోకి వెళ్లాయి. హైడ్రా ఏర్పాటుతో ఈవీడీఎం విభాగం జీహెచ్ఎంసీ నుంచి బదలాయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను జీహెచ్ఎంసీ నుంచి తొలగించారు. ఈ పనులను హైడ్రా పరిధిలోకి తీసుకువస్తూ సోమవారం పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హైడ్రా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ పనులకు త్వరలో టెండర్లు పిలిచి మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను చేపట్టింది. కాగా, ఇటీవల జీహెచ్ఎంసీ రూ.11 కోట్లతో మాన్‌సూన్ ఎమర్జెన్సీ, ఇన్‌స్టంట్ రిపేర్స్ టీమ్ (వెహికల్స్ అండ్ మ్యాన్‌పవర్) టెండర్లలో గోల్‌మాల్ జరగడం, ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాయడంతో వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే సీఎం సైతం ఒకింత ఆగ్రహం వ్యక్తం

మిగతా IVవ పేజీలో



నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మిస్ ఇండియా నందినీ గుప్తా




కాచిగూడ రైల్వే స్టేషన్‌కు లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయగా, సోమవారం రాత్రి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కుమార్ జైన్, హైదరాబాద్ రైల్వే డీఆర్ఎం లోకేశ్ విష్ణవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే హరీశ్‌తో కలిసి ప్రారంభించారు.

## బస్సులు పెంచమంటే..
# పాస్ ధరలు పెంచేశారు!

### 24 శాతం నుంచి 50 శాతానికి పెంపు

సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : తాంబూలం ఇచ్చేశాం తన్నుకు చావండి అన్న చందంగా ఆర్టీసీ అధికారుల తీరు ఉంది. వాస్తవ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకోకుండా బస్సు పాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచేశారు. ఏకంగా 24 శాతం నుంచి 50 శాతం వరకు బస్ పాస్‌ల ధరలు పెంచుతూ సామాన్య ప్రయాణికులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం వేసింది. రద్దీ అధికంగా ఉంటుందని ప్రయాణికులకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బస్సు పాస్ ధరలు పెంచుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. రద్దీ అధికంగా ఉంటే బస్సుల సంఖ్య పెంచాల్సింది పోయి బస్సు పాస్ ధరలు పెంచి మరో బస్సులో కూడా ప్రయాణించొచ్చని ఆర్టీసీ చిలకపలుకులు పలికడంపై తీవ్ర విమర్శలు



మిగతా IVవ పేజీలో

## హెచ్ సిటీ పట్టాలెక్కేనా?

రూ. 7032 కోట్లతో 50 చోట్ల పనులు ● 17 నెలలుగా ప్రారంభానికి నోచుకోని పనులు

భూ సేకరణలో పెరుగుతున్న న్యాయపరమైన చిక్కులు

జఠిలమవుతున్న ట్రాఫిక్ పట్ల వాహనదారుల అసహనం

- బంజారాహిల్స్ విరంచి దవాఖాన నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్ వరకు 200 ఫీట్ల మేర రహదారిని విస్తరించాలని నిర్ణయించారు. నిర్మాణానికి గానూ రూ. 150కోట్ల అంచనాతో టెండర్లు పిలిచారు. ప్రస్తుత టెండర్ ప్రక్రియ తుది దశలో ఉంది. 16 చోట్ల ఆస్తులను భూ సేకరణ విభాగం అధికారులు యాజమానులకు నోటీసులు జారీ చేశారు. మరో 16 చోట్ల ఆస్తుల స్వాధీనానికి యాజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల ఆస్తుల స్వాధీనంలో గుర్తింపు ప్రక్రియ జరుగుతున్నది. ఇప్పట్లో భూ సేకరణ పూర్తి చేయడం కష్టసాధ్యంగా మారింది.
- రూ.1090 కోట్లతో కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్లలో అండర్‌పాస్‌లు స్టీల్ బ్రిడ్జిలకు టెండర్లు పూర్తి చేశారు. మొత్తం ఈ ప్రాజెక్టులో సేకరించాల్సిన 129కి పైగా ఆస్తుల్లో పట్టుమని 10 శాతం కూడా పూర్తి చేయలేదు. భూ సేకరణ ప్రక్రియపై బాధితులకు నోటీసులు జారీ చేస్తున్నామని, ఆరు నెలల్లో కొంత మేర క్లారిటీ వస్తుందని అధికారులు చెబుతున్నారు. భూ సేకరణపై స్పష్టత లేకుండానే టెండర్లు పిలిచి ఏజెన్సీకి కట్టబెట్టారు. భూ సేకరణపై స్పష్టత రాకపోవడంతో ఒప్పందంలో జాప్యం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, ఫిలింనగర్, మహారాజ అగ్రసేన్, క్యాన్సర్ దవాఖాన జంక్షన్ల వద్ద ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి బయటపడటం వాహనదారులకు సవాల్‌గా మారింది.



**సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ)**

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్ సిటీ) ప్రాజెక్టుగా శ్రీకారం చుట్టారు. 58 చోట్ల పనుల్లో భాగంగా ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, రహదారుల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకు రూ. 7032 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగతా IVవ పేజీలో

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం IV

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

## ఈఎస్ఐ దవాఖానలకు బాకీ ₹80 కోట్లు

- పెండింగ్ బకాయిల కోసం సప్లయర్స్ ఎదురుచూపు
- మందులు, సర్జికల్ మెటీరియల్స్ సప్లై బిల్లులు పెట్టినా నిధులు విడుదల చేయని రాష్ట్ర ఆర్థిక శాఖ
- ఇప్పటికే ముఖ్యమైన ఔషధాల సరఫరా నిలిపిన వైనం
- చేసేదేమీ లేక ప్రైవేట్ ఫార్మసీలను ఆశ్రయిస్తున్న రోగులు

ఈఎస్ఐ అసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు ఏడాదికాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. సప్లయర్స్‌కు చెల్లించాల్సిన బిల్లులు నేటికీ అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ చెల్లించకపోవడంతో డిస్పెన్సరీలకు అందించే మందులు, మెటీరియల్స్‌ను సప్లయర్స్ ఒక్కొక్కటిగా నిలిపేస్తున్నారు. ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.80కోట్లు చెల్లించాలని బిల్లులు పెట్టుకున్నా వాటిని స్టేట్ ఫైనాన్స్ తిరస్కరిస్తుండటం గమనార్హం. కేంద్రప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌ను సైతం పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ తీరుపై ఈఎస్ఐ కార్డు కలిగిన రోగులంతా మండిపడుతున్నారు. - సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ)




**రాష్ట్రవ్యాప్తంగా** రూ. 21వేల లోపు నెల వేతనం కలిగి ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే పొరుగుసేవల ఉద్యోగులు, పరిశ్రమలు, హోటళ్లు, కళాశాలలు, పాఠశాలలు మొదలగు రంగాల్లో పనిచేసే సిబ్బందింతా ఈఎస్ఐ వైద్యసేవలకు అర్హులు. వారందరికీ చెల్లించే నెల వేతనంలోనే వైద్యసేవల నిమిత్తం ఆయా సంస్థలు తప్పనిసరిగా ఈఎస్ఐ చెల్లిస్తాయి. ఈఎస్ఐ కార్డు కలిగిన వారికి డిస్పెన్సరీలు, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించడం, ఉచితంగా మందులు ఇవ్వడం, సర్జరీలు సైతం నిర్వహిస్తుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీలకు నాచారం, ఆర్‌సీపురం, వరంగల్‌లోని నోడల్ సెంటర్ల నుంచే మందులు, సర్జికల్ మెటీరియల్ పరికరాలు సరఫరా చేస్తుంటారు. నోడల్ కేంద్రాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేట్ కాంట్రాక్ట్ ప్రాతిపాదికన 450 రకాల

మిగతా IVవ పేజీలో

